MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
TS-bPASS
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్య్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595


# క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

గురువారం 22-05-2025 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




# ట్రాఫిక్ క్లీన్, చిరు వ్యాపారుల కన్నీళ్లు

- వెనకకు జరిగిన బండ్లు %-% ముందుకు కదలలేని జీవితం
- 30 ఏళ్లుగా రోడ్డుపై వ్యాపారం చేస్తున్నామని వ్యాపారుల వేదన
- ఫ్లైఓవర్ కింద వ్యాపార సముదాయాల ఏర్పాటుపై అధికారుల హామీ
- ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఆక్రమణలపై సిబ్బందితో వాగ్వాదం
- మాజీ కౌన్సిలర్ల జోక్యం, వ్యాపారులకు కొంత గడువు ఇవ్వాలని విజ్ఞప్తి


2లో

# ధాన్యం సేకరణలో నిర్లక్ష్యానికి కారకులు ఎవరు ?



2లో

- ఐకెపి సెంటర్స్, అధికారులు, రైస్ మిల్లర్స్ నిర్లక్ష్యం ఖరీదు నిండా మునుగుతున్న రైతు
- అకాల వర్షాలతో తడిసి మొలకెత్తుతున్న ధాన్యం
- రైస్ మిల్లులో భారీగా ధాన్యం బస్తాలలో తరుగు తీస్తున్న వ్యాపారులు
- అధికారులకు ఈ విషయం తెలిసిన తెలవనంటూ నటిస్తున్న వైనం
- లారీల కాంట్రాక్టర్ నిర్లక్ష్యం తో లారీల కొరతతో తడిసి బస్తాలలో మొలకెత్తుతున్న దాన్యం
- రైతులు చేసేదేమీ లేక ప్రవేట్ వ్యాపారులకు అమ్ముకుంటున్నారు.



# కాళేశ్వరం ప్రాజెక్టు పై కాంగ్రెస్, బీజేపీలు కుట్రలు చేస్తున్నాయి.

- కాళేశ్వరం పై నోటీసులు దూది పింజల్లా తేలిపోతాయి.ం
- రాష్ట్రంలో నడిచేది కమిషన్ల పాలన.
- సుంకిశాల ప్రాజెక్టు కూలినా ప్రభుత్వం స్పందించక పోవటం శోచనీయం.
- ఎప్పటికైనా న్యాయం, ధర్మమే గెలుస్తుంది.
- నిజాయితీ ఎప్పటికీ ఓడిపోదు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.



4లో

# ట్రాఫిక్ క్లీన్, చిరు వ్యాపారుల కన్నీళ్లు





**మిర్యాలగూడ, క్రైమ్ మిర్రర్ మే 21:** మిర్యాలగూడ పట్టణంలో అనేక ఏళ్లుగా వాహనదారులకు తలదన్నే ట్రాఫిక్ సమస్యలపై పోలీసులు చర్యలు ప్రారంభించారు. బుధవారం సాగర్ రోడ్డులో ఫుట్‌పాత్‌లపై ఉన్న తోపుడు బండ్లు, బడ్డీ కొట్లను పోలీసులు తొలగించడం మొదలుపెట్టారు. ఈ చర్యల వల్ల రోడ్లు విశాలంగా మారడంతో ట్రాఫిక్ సమస్యలు కొంతవరకు తగ్గినట్టు ప్రజలు భావిస్తున్నారు. అయితే, దీని వెనుక జీవనోపాధి కోల్పోతున్న వాస్తవాన్ని ఎవరు చూసేవారు? ఆ ప్రాంతంలో గత 30 ఏళ్లుగా చిరు వ్యాపారం చేస్తున్న వ్యాపారులు ఈ చర్యలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. “ఇదే మా జీవనాధారం. మా కుటుంబాలు ఈ వ్యాపారాలపై ఆధారపడి బతుకుతున్నాయి. ఇప్పుడు మమ్మల్ని ఇక్కడి నుంచి వెళ్ళగొడితే మాకేమి దిక్కు?” అంటూ వారు గుండెలవిసేలా ప్రశ్నిస్తున్నారు. పోలీసుల చర్యలతో మిర్యాలగూడలోని టూ టౌన్ ఇన్స్పెక్టర్ సోమనరసయ్య, ఎస్ఐలు రాంబాబు, నాగేంద్ర, ట్రాఫిక్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొని ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగించారు. ఈ సందర్భంగా వ్యాపారులు, పోలీసుల మధ్య వాగ్వాదం కూడా చోటుచేసుకుంది. ఘటన స్థలానికి చేరుకున్న మాజీ కౌన్సిలర్లు ఎండీ. జానీ, అలగడప గిరిధర్‌లు అధికారులను కలుసుకుని, “వ్యాపారులను పూర్తిగా తొలగించకుండా కొంత గడువు ఇవ్వాలి. ఫుట్‌పాత్ కిందికి బండ్లు జరిపి స్థలాన్ని శుభ్రంగా ఉంచేలా చూడొచ్చు,” అంటూ విన్నవించారు. అధికారులు తమ విధి నిర్వహణలో భాగంగా ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని చెబుతుండగా, స్థానిక ఎమ్మెల్యే సహకారంతో ఫ్లైఓవర్ కింద వ్యాపార సముదాయాల నిర్మాణం జరుగుతోందనీ, చిరు వ్యాపారులు అక్కడికి తరలివెళ్లాలని సూచిస్తున్నారు. అయితే ఒకదిశగా ప్రజలు ట్రాఫిక్ రాహదారులు స్వేచ్ఛగా మారుతున్నందుకు సంతోషిస్తున్నా, మరొకవైపు జీవిత పోరాటం చేస్తున్న చిన్న వ్యాపారుల కన్నీళ్లు మిగిలిపోతున్నాయి. ఇక ఆర్టీసీ బస్టాండ్ ఎదుట అక్రమంగా ఏర్పాటైన తోపుడు బండ్ల వల్ల స్థానిక షాపులపై ప్రభావం పడుతోందని పలువురు వ్యాపారులు ఫిర్యాదు చేయడంతో, ఆ ఆక్రమణలను కూడా అధికారులు తొలగించారు. ఈ సందర్భంలో ఆర్టీసీ సిబ్బందితో కొంత వాగ్వాదం చోటు చేసుకుంది. “బస్టాండ్ పరిధిలో ప్రైవేట్ వ్యక్తులు దుకాణాలు ఏర్పాటు చేయరాదు” అంటూ ఆర్టీసీ అధికారులు స్పష్టం చేశారు. అయితే పట్టణ ప్రజల అభిప్రాయం ప్రకారం, ఈ ఆక్రమణలు అధికారుల నిర్లక్ష్యం వల్లే పెరిగాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

# ధాన్యం సేకరణలో నిర్లక్ష్యానికి కారకులు ఎవరు ?

**క్రైమ్ మిర్రర్ తుంగతుర్తి:** రైతే రాజ్యానికి వెన్నుముక ఇది చెప్పుకోవడానికి వినడానికి మాత్రమే నిజంగా రైతును అప్పులపాలు చేస్తున్న వ్యవస్థలు మొత్తం అందరూ రైతు జపం చేసేవారే పట్టించుకునే నాధుడే లేడు ప్రభుత్వాలు మారిన రైతుల రైతుల పరిస్థితి మారదాయే తుంగతుర్తి నియోజకవర్గ మొత్తంగా ఐకెపి సెంటర్లు ధాన్యం సేకరణలో ఆలస్యం అవ్వడానికి ఒకరిపై ఒకరు సాకులు చెపుడే ధాన్యం కాంటాలు వేస్తే లారీలు రాకపోయే!.. వచ్చిన లారీలకు దాన్యమెత్తితే నాంచుతూ రైస్ మిల్లర్లు దిగుమతిలో ధాన్యం కోత పెడుతున్నారు. ఈ విషయం అధికారుల దృష్టికి తీసుకెళ్తే వారు కూడా తెలిసి తెలియనట్టు వ్యవహరిస్తున్నారు. ఐకెపి సెంటర్లలో ధాన్యం బస్తాలు లారీల కోసం ఎదురుచూస్తూ అకాల వర్షానికి తడిసి బస్తాలలోనే మొలకెత్తుతున్నది. అడపాదడపా పై అధికారులు ఐకెపిసెంటర్లను సందర్శించి వెళుతున్నారా తప్ప సమస్య పరిష్కారానికి మార్గాలు కనుగొన్నపాయే దీనికి కారణం ఒక జిల్లాలో పండించిన ధాన్యాన్ని మరో జిల్లాలో ఉన్న రైస్ మిల్లులకు కేటాయించడం వలన నియంత్రణ కోల్పోతున్నారు. అందరి మధ్యలో ఆగమవుతున్న రైతు. అకాల వర్షానికి తడుస్తున్న ధాన్యం తుంగతుర్తి నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో బుధవారం కురిసిన వర్షానికి కొనుగోలు కేంద్రాల్లోని వరి ధాన్యం తడిసిపోయింది. ధాన్యం కుప్పల కిందకు నీరు రాకుండా రైతులు నానా తంటాలు పడ్డారు. రైతులు ఆరుగాలాలు కష్టపడి పండించిన పంట అకాల వర్షానికి తడవడంతో తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. సరైన సమయంలో లారీలు రాకపోవడంతో తూకం వేసిన ధాన్యపు బస్తాలు వర్షానికి తడిసిపోవడం, రోడ్డుకు ఇరువైపులా ధాన్యాన్ని పోసిన రైతులు టార్పలిన్ కప్పిన ఈదురు గాలుల బీభత్సవానికి గాల్లోకి లేచిపోయాయి. చేతికి వచ్చిన పంట ఇలా అకాల వర్షాలకు తడిసిపోవడంతో అన్నదాతలు గుండెలు బాదుకుంటున్నారు. ప్రభుత్వం స్పందించి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు





## గౌతమినగర్‌లో నూతన కార్యవర్గం ఏర్పాటు...

### కార్పొరేటర్‌ను కలిసి అభివృద్ధి కోరిన సభ్యులు

**క్రైమ్ మిర్రర్, వనస్థలిపురం, మే 21:** బి.యన్. రెడ్డి నగర్ డివిజన్ పరిధిలో గౌతమి నగర్ కాలనీలో నూతన సంక్షేమ సంఘం కార్యవర్గం ఏర్పడిన సందర్భంగా సభ్యులు మంగళవారం జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో అభివృద్ధి పనులు, ప్రస్తుత సమస్యల పరిష్కారానికి సంబంధించి వినతిపత్రాన్ని అందజేశారు. కార్పొరేటర్ లచ్చి రెడ్డి నూతన కార్యవర్గాన్ని అభినందించి, కాలనీలో వచ్చే రోజుల్లో తగిన ప్రాధాన్యతనిస్తూ అన్ని సమస్యలను పరిష్కరించేందుకు తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షుడు సుధాకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కిషన్, ట్రెజరర్ సాయిబాబా, ఉపాధ్యక్షులు రాజు, నారాయణరావు, జాయింట్ సెక్రటరీలు గోపీచంద్, హరి రెడ్డి, సుకుమార్, ఆంజనేయులు, లోకేష్ చారి, ఆర్గనైజింగ్ సెక్రటరీ కరుణాకర్, పి.హెచ్. రెడ్డి, రవికుమార్, కార్యవర్గ సభ్యులు భాస్కర్ గౌడ్, జగన్, శ్రీ రామ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి.

**చండూరు, క్రైమ్ మిర్రర్ :** మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 34 వ వర్ధంతిని బుధవారం చండూరు మున్సిపల్ కేంద్రంలోని స్థానిక రాజీవ్ చౌక్ లో కాంగ్రెస్ పార్టీ చండూరు మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం, ఆ పార్టీ చండూరు పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ స్వర్గీయ రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. దేశం కోసం తన ప్రాణాలనే త్యాగం చేశాడని గుర్తుకు చేశారు. స్వర్గీయ రాజీవ్ గాంధీని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, ట్రస్మా జిల్లా అధ్యక్షులు కోడి శ్రీనివాసులు, మాజీ సర్పంచులు కోడి గిరి బాబు, కావలి ఆంజనేయులు, నల్లగంటి మల్లేశం, బొమ్మరగోని సైదులు, భూతరాజు ఆంజనేయులు, మేకల వెంకట్, నాయకులు మందడి శంకర్ రెడ్డి, నర్సింహా, మాజీ కౌన్సిలర్ మంచుకొండ సంజయ్, సంకోజు బ్రహ్మం, కల్లెట్ల మారయ్య, భూతరాజు వేణు, బూతరాజు దశరథ, బెల్లంకొండ శేకర్ గౌడ్, గండూరి జనార్ధన్, బీనపల్లి శేఖర్ గౌడ్, పున్న ధర్మేందర్, పన్నాల లింగయ్య యాదవ్,గజ్జల కృష్ణారెడ్డి, ఇరిగి శంకర్, ఇరిగి వెంకటేశం, నల్ల కృష్ణయ్య, మహిళా అధ్యక్షురాలు పల్లవి, జంగయ్య, జావేద్ తదితరులు పాల్గొన్నారు.



# రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జయరాం రెడ్డి కొనియాడారు.బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు టీవీ.హిదాయతుళ్ళ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమానికి జయరాం రెడ్డి హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జయరాం రెడ్డి మాట్లాడుతూ ఐటీ రంగ వృద్ధికి రాజీవ్ గాంధీ బాటలు వేశారని దేశానికి టెక్నాలజీని పరిచయం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని ప్రధానిగా దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా,నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## విశ్వేశ్వరాయ ఇంజనీర్స్ కాలనీలో సీసీ కెమెరాలు, రోడ్ల ప్రారంభోత్సవం

**హస్తినాపురం, క్రైమ్ మిర్రర్:** విశ్వేశ్వరాయ ఇంజనీర్స్ కాలనీలో సీసీ కెమెరాలు మరియు 580 మీటర్ల సీసీ రోడ్ల పనుల ప్రారంభోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్, కార్పొరేటర్ సుజాత నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మల్కాజ్గిరి ఎంపీగా ఉన్నప్పుడు మంజూరు చేసిన నిధులతో ఈ అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. విశ్వేశ్వరాయ కాలనీలో రోడ్లు, డ్రైనేజీలు పూర్తిగా అభివృద్ధి చేసేందుకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. "పార్టీ మారింది అభివృద్ధి కోసం, నేడు అధిక నిధులు అందుబాటులోకి రావడమే అందుకు నిదర్శనం. విశ్వేశ్వరాయ కాలనీతో పాటు హస్తినాపురంలోని అన్ని కాలనీల అభివృద్ధి కోసం మరిన్ని నిధులు తీసుకొస్తాను," అని కార్పొరేటర్ సుజాత నాయక్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధికి సహకరిస్తున్న కార్పొరేటర్ సుజాత నాయక్, చంద్రశేఖర్ రెడ్డిలకు కాలనీ అసోసియేషన్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్



అధ్యక్షుడు శశిధర్ రెడ్డి, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, బ్రహ్మ రెడ్డి, సతీష్ గౌడ్, నరసింహ, జనార్ధన్, యాదయ్య, కాలనీ అధ్యక్షుడు దోర్నాల విజయభాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోల్నం అమర్ నాథ్ యాదవ్, మంద ప్రవీణ్, మంద శ్రీనివాస్ రెడ్డి, శ్రీపతి శ్రీనివాస్ రెడ్డి మంకాల శేఖర్ రెడ్డి ఐలేష్ గౌడ్, మిడిమలాపు శ్రీనివాస్ రెడ్డి, అల్వాల్ రెడ్డి, కాస వెంకటేష్, ధర్మారెడ్డి, ప్రసాద్ రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ విద్యా విధానాన్ని అమలు చేయాలి





**చౌటుప్పల్,క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** విద్యార్థులకు శాస్త్రీయ విద్యా విధానాన్ని అమలు చేయాలని, తీసుకొచ్చిన నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని, మే 21 నుండి 25 వరకు జరుగు జిల్లా క్లాసులు జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు మేడబోయిన మమత, జన విజ్ఞాన వేదిక నాయకులు రమేష్ అన్నారు... బుధవారం రోజున చౌటుప్పల్ లోని చందన హైస్కూల్లో భారత విద్యార్థి ఫెడరేషన్ ( ఎస్ఎఫ్ఐ ) జిల్లాస్థాయి క్లాసులు మే 21 నుండి 25 వరకు జరుగుతున్నాయి. బుధవారం మొదటి క్లాసు శాస్త్రి ఆలోచన క్లాసును జన విజ్ఞాన వేదిక నాయకులు రమేష్ బోధించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... విద్యార్థులు శాస్త్రీయ విద్యా విధానం కోసం పోరాడాలని, పాలక ప్రభుత్వాలు శాస్త్రీయ విద్యా విధానాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని, నూతన విద్యా విధానం అమలువైతే బడుగు బలహీన విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి నెలకొందని, అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఫెలోషిప్లను భర్తీ చేయాలని అదేవిధంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రజా పాలన చెప్పి అధికారులను వచ్చి సంవత్సరం గడుస్తున్న గాని విద్యా రంగంలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కాక విద్యార్థులకు చదువు దూరమయ్యే పరిస్థితి నెలకొందని రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని కేటాయించాలని విద్యా రంగంలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించే విధంగా కార్యాచరణ రూపొందించాలని, విద్యార్థులు శాస్త్రీయ ఆలోచనపై అలవాటు చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం విద్యార్థులపై మతత్వ భావాలను పెంచే విధంగా కృషి చేస్తుందని ఈ విధానంపై వ్యతిరేకంగా పోరాడాల్సిందిగా ఈ తరం విద్యార్థి యువకులపై ఉందని అదేవిధంగా చౌటుప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు సమాజ మార్పు కోసం, సంఘ విస్తరణ కోసం విద్యార్థుల ఆలోచనలను మార్చే విధంగా ఈ శిక్షణ తరగతులు ఎంతో తోడ్పాటు అందిస్తాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎన్ఎమ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వారు గోవర్ధన్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ లావుడియ రాజు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు జిల్లా సహాయ కార్యదర్శి తెగుళ్ల శ్రీనివాస్ ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె శివకుమార్, మాజీ జిల్లా నాయకులు తడక మోహన్, జిల్లా కమిటీ సభ్యులు పుట్టల ఉదయ్ మైసొల్ల నరేందర్, మాజీ మండల అధ్యక్షులు బర్రె రాజు, పిఎన్ఎమ్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ, వరుణ్,నందు,శివ,కార్తీక్, మధు, తదితరులు పాల్గొన్నారు.....



## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ.

**చండూరు, క్రైమ్ మిర్రర్ :** మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ. 89,000 విలువైన చెక్కులను కాంగ్రెస్ పార్టీ చండూరు పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్ బుధవారం చండూరు మున్సిపల్ కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ వద్ద లబ్ధి దారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు కోడి శ్రీనివాసులు, మాజీ సర్పంచులు కోడి గిరిబాబు, నల్లగంటి మల్లేష్, మాజీ కౌన్సిలర్ మంచుకొండ సంజయ్, సంకోజు బ్రాహ్మం, భూతరాజు వేణు, గండూరి జనార్ధన్, బీనపల్లి శేఖర్ గౌడ్, పున్న ధర్మేందర్, కల్లెట్ల మారయ్య, గజ్జెల కృష్ణారెడ్డి , గుంటి శ్రీను, గండూరి జనార్ధన్, జూలూరు వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**క్రైమ్ మిర్రర్,మంగపేట:** మండలంలోని వాగొడ్డుగూడెం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన బుడుగుల పిచ్చయ్య అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగరమేష్ ఆదేశాలమేరకు బుధవారం ట్రస్ట్ సభ్యులు బాధిత నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పి దశదిన కర్మలకు ఖర్చుల నిమిత్తం 25 కేజీల బియ్యం, రూ, 2000 నగదును కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు కొమరం శివాజీ ,ఆలం శ్రీను, గట్టిపల్లి అర్జున్, చౌలం బాబు,గట్టిపల్లి బాలకృష్ణ గ్రామస్తులు గట్టిపల్లి సమ్మయ్య ,చౌలం నవీన్ ,చౌలం సుధాకర్, కొట్టెం రాము, బుడుగుల కృష్ణ,పూనెం గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడులో రాజీవ్ గాంధీకి నివాళులు

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యములో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటీ నారాయణ,మండల అధ్యక్షుడు బిమనపల్లి సైదులు,మాజీ సర్పంచులు ,ప్రజాప్రతినిధులు, జిల్లా,మండల నాయకులు పాల్గొన్నారు.





## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

**క్రైమ్ మిర్రర్, వలిగొండ :** దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని బుధవారం వలిగొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ విగ్రహానికి సమర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ దేశ ప్రధానిగా రాజీవ్ గాంధీ ఎన్నో సంస్కరణ చేపట్టడం జరిగిందని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బత్తిని సహదేవ్, చెరుకు శివయ్య, రేఖల ప్రభాకర్, కాసుల వెంకటేశం, బత్తిని సత్యనారాయణ, బత్తిని వరుణ్, సయ్యద్ పాషా, కీర్తి రమేష్, దండ మల్లికార్జున్, ఆరోగ్యం, చిలుకూరు సత్తిరెడ్డి పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీకి ఘన నివాళులు



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మీర్పేట్ కార్పొరేషన్ జిల్లెలగూడలోని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించిన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టియుఎఫ్ఐడిసి చైర్మన్ చల్లా నరసింహారెడ్డి. ఈ కార్యక్రమంలో చల్లా బాల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సిద్దాల శ్రీశైలం గౌడ్, రామచందర్, మాజీ ఎంపీటీసీ నిమ్మల వెంకటేష్ గౌడ్, కంటెస్టెంట్ కార్పొరేటర్లు పరశురాం, శేఖర్ రెడ్డి, శ్రీనివాస్, ఎస్సీ సెల్ డిపార్ట్మెంట్ మాధురి శ్రీనివాస్, సోషల్ మీడియా డిపార్ట్మెంట్ సిద్దేశ్వర చారి, ఐతరాజు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విమలదేవి జన్మదిన వేడుకలు

**కూకట్ పల్లి, మే 21 (క్రైమ్ మిర్రర్) :** హైదర్ నగర్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు విమల దేవి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం ఆమె పుట్టినరోజు సందర్భంగా శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ, స్థానిక డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ లు తమ కార్యాలయాలలో శాలువా కప్పి సన్మానించి మాట్లాడుతూ కష్టపడి పని చేసే స్వభావం గల నాయకురాలు విమల అని, ప్రజా సేవకురాలు అని కొనియాడి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళా నాయకులు, సన్నిహితులు,బంధువులు కేక్ కట్ చేపించి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వెలగాలని ఆశీర్వదించారు. కార్యక్రమం లో కార్యకర్తలు, మహిళలు స్థానికులు పాల్గొన్నారు.



# కాళేశ్వరం ప్రాజెక్టు పై కాంగ్రెస్, బీజేపీలు కుట్రలు చేస్తున్నాయి.

**క్రైమ్ మిర్రర్, నల్గొండ బ్యూరో :** కాళేశ్వరం ప్రాజెక్టు ను విఫల ప్రాజెక్టు గా చూపించేందుకు కాంగ్రెస్, బీజేపీ లు కుట్రలు చేస్తున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. బుధవారం నల్గొండ పట్టణంలో జరిగిన ఓ వివాహ వేడుకకు హాజరైన ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రజా పాలనకు బదులు కమిషన్ల పాలన నడుస్తోందని ఎద్దేవా చేశారు. మూడు నెలలైనా ఎస్సెల్బీసీ టన్నెల్ లో గల్లంతయిన కార్మికుల మృతదేహాలను కాంగ్రెస్ ప్రభుత్వం బయటకు తీసుకు రాలేకపోయిందని విమర్శించారు. కమిషన్లు లేనిదే రాష్ట్రంలో ముఖ్యమంత్రి, క్యాబినెట్ మంత్రులు ఏ పనులు చేయడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు పై ఎన్ని నోటీసులు ఇచ్చినా అవి దూది పింజల్లా తేలిపోతాయని వ్యాఖ్యానించారు. ప్రజలు కాంగ్రెస్ ను తిరస్కరిస్తున్నారని అంటూనే గత 17 నెలలుగా పాలన చేతకాక, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించే నాటకాలు ఆడుతోందని దుయ్యబట్టారు. కమీషన్లు ఇస్తేనే ప్రభుత్వం కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించే హీన స్థితికి దిగజారిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అవినీతిని తట్టుకోలేక కాంట్రాక్టర్లు సచివాలయంలో ధర్నా చేయడం వాస్తవ పరిస్థితిని తెలియ జేస్తోందని వ్యాఖ్యానించారు. నల్గొండలో సుంకిశాల ప్రాజెక్టు కూలినా ఇప్పటికీ ప్రభుత్వం స్పందించ పోవడం శోచనీయమన్నారు కాంగ్రెస్, బీజేపీ లు కలిసి కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధిని బలి పెడుతున్నాయని ధ్వజమెత్తారు. ఎప్పటికైనా న్యాయం, ధర్మమే గెలుస్తుందని పేర్కొన్నారు. నిజాయితీ ఎప్పటికీ ఓటమి అనేది ఉండదని అన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేయలేని




చేతగాని దద్దమ్మ ప్రభుత్వం ఈ ప్రభుత్వం అని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రతిపక్షంగా తాము డిమాండ్ చేస్తుంటే విచారణలు, కమిషన్ల పేరిట ప్రభుత్వం కాలయాపన చేసే ప్రయత్నం చేస్తుందని కేటీఆర్ ఆరోపించారు. ఆడపడుచులకు తులం బంగారం ఏమైంది ? 4 వేల రూపాయల పింఛన్లు ఏమయ్యాయి ? అని సూటిగా ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పే రోజులు త్వరలోనే వస్తాయని అంటూనే ప్రజలు తిరగబడే రోజులు వచ్చాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జి. జగదీశ్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రమావత్ రవీందర్ నాయక్, కంచర్ల భూపాల్ రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, గాదరి కిషోర్ కుమార్, చిరుమర్తి లింగయ్య, బూడిద బిక్షమయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## సీతారామ కెనాల్ పెండింగ్ భూసేకరణ వేగవంతం చేయాలి.

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

**భద్రాద్రి కొత్తగూడెం మే 21 :** సీతారామ ఎత్తిపోతల పథకం కెనాల్ భూసేకరణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం సీతారామ ఎత్తిపోతుల పథకం కెనాల్ భూ సేకరణ పై ఇరిగేషన్ మరియు సర్వే అధికారులతో కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీతారామ కెనాల్ నిర్మాణానికి భూసేకరణ కోసం గ్రామసభలు నిర్వహించాలన్నారు. జిల్లావ్యాప్తంగా వారం రోజుల్లోగా గ్రామసభలు నిర్వహణ పూర్తి చేయాలన్నారు. కాల్వల ఏర్పాటుతో రైతులకు భూమి విలువ పెరుగుతుందని అవగాహన కల్పించాలన్నారు. ఇరిగేషన్ అధికారులు సర్వేయర్లు సమన్వయంతో భూసేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వేయర్లకు అవసరమైన ఆధునిక యంత్ర పరికరాలు, లాప్టాప్ లు అందజేస్తామన్నారు. భూ సర్వే లో ఆధునిక పద్ధతులను అవలంబించి వేగవంతంగా భూ సర్వే పూర్తి చేయాలన్నారు. భూ సర్వే లో ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఇరిగేషన్ అధికారులు జిల్లావ్యాప్తంగా ఉన్న చెరువులలో పూడిక తీయు విధంగా ప్రణాళికలు చేపట్టాలని ఆదేశించారు. చెరువుల వద్ద మార్కింగ్ ఏర్పాటు చేసి అవసరమైన రైతులకు పొలాల్లో ఉపయోగించు కునేందుకు మట్టిని తీసుకు వెళ్లే విధంగా పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలన్నారు. చెరువులన్నిటిలో పూడిక తీయడం ద్వారా నీటి నిల్వలు పెంచుకోవచ్చని ఆయన అధికారులకు సూచించారు

## మాజీ సర్పంచులపై కక్ష సాధింపు చర్య మానేయండి

**పెండింగ్ బిల్లులు చెల్లించి**

**స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించండి.**

**తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్**

**హైదరాబాద్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** ఓ ప్రభుత్వమా మాపై కక్ష సాధింపు చర్య మానేయండి బిల్లులు చెల్లించండి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ విజ్ఞప్తి గ్రామాలలో అభివృద్ధి పనులు చేసిన సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించి స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఇప్పటికే అనేకమంది సర్పంచులు అప్పులు చేసి వడ్డీలకు డబ్బులు ఇచ్చిన డబ్బులు చెల్లించినందుకు వారితో వేధింపులు భరించలేక అనేకమంది సర్పంచులు సూసైడ్ చేసుకున్నారు, కొంతమంది సర్పంచులు మరణించడం జరిగింది.సర్పంచుల కుటుంబాలు అప్పుల బాధతో చిన్న బిన్నమవుతున్నవి కావున సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య, కార్యదర్శి కేశ బోయిన మల్లయ్య, మెడబోయిన గణేష్, పద్మా రరెడ్డి, బీరప్ప,రవి తదితరులు పాల్గొన్నారు.





## వివాహ వేడుకలలో పాల్గొన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్

**కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి**

**సంస్థాన్ నారాయణపూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు సోమన బోయిన చంద్రశేఖర్ యాదవ్ బామ్మర్ది జనగాం వాస్తవ్యులు మహేష్ యాదవ్-మౌనిక దంపతుల వివాహ వేడుకలు శ్రీ వెంకటేశ్వర గార్డెన్ ఫంక్షన్ ఫంక్షన్ హాల్ లో వారి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో , బిఆర్ఎస్ నాయకులు జక్కిడి ధన్వంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, జక్కలి విక్రమ్, చిలువేరు అంజయ్య, ఉప్పల నాగరాజు, సోమనబోయిన నిరంజన్, రేవన పెల్లి గోపాల్, బద్దుల యాదగిరి, ఈసం శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

**25వ తారీకు ఆదివారం రోజున యాదవిదిగా పరీక్షలు కొనసాగుతాయి**

**కళాశాల ప్రిన్సిపాల్ బి.మాతేశ్వరి**

**సంస్థాన్ నారాయణపుర్,క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు ఈనెల 22 నుండి 28 వరకు జరుగుతాయని కళాశాల ప్రిన్సిపాల్ బీ.మాతేశ్వరి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొదటి సంవత్సర పరీక్షలు ఉదయం 9 నుండి 12 వరకు ద్వితీయ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 5:30 వరకు నిర్వహిస్తామని అన్నారు.పరీక్ష సమయానికి విద్యార్థులు అరగంట ముందే సరైన సమయానికి హాజరై ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని తెలియజేశారు. 25వ తారీఖున ఆదివారం రోజు కూడా పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు.

## రాజీవ్ గాంధీ చిత్రపటానికి ఘనంగా నివాళు లర్పించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**కూకట్ పల్లి, మే 21 (క్రైమ్ మిర్రర్) :** మాజీ ప్రధాని స్వర్గీయ కీ.శే రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిదిలోని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కార్యాలయంలో చిత్రపటానికి కార్పొరేటర్ పూలమాల వేసి ఘణ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. దేశంలో బీదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, శివరాజ్ గౌడ్, షౌకత్ అలీ మున్నా, సయ్యద్, పోశెట్టిగౌడ్, బాలస్వామి, ఖలీమ్, రాజ్యలక్ష్మి, రమాదేవి, సౌందర్య, అరుణ, అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు.

**ఎన్ ఎస్ యు ఐ జాతీయ అధ్యక్షుడు వరుణ్ చౌదరి పిలుపు మేరకు మొక్కలు నాటడం, మొక్కల పంపిణీ**

**ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు గొల్ల జాన్**



**కుత్బుల్లాపూర్, మే 21 (క్రైమ్ మిర్రర్) :** దివంగత నేత, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధి 34వ వర్ధంతి సందర్భంగా గొల్ల జాన్ ఘనంగా నివాళులు అర్పించి, మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. సాంకేతిక రంగాన్ని భారతదేశానికి పరిచయం చేసిన వ్యక్తి రాజీవ్ గాంధీ అని గొల్ల జాన్ అన్నారు. ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ 1944 ఆగస్టు 20న ముంబయి లో జన్మించారని, భారతదేశం స్వాతంత్ర్యం సాధించేనాటికి రాజీవ్ వయసు కేవలం 3 సంవత్సరాలు మాత్రమేనని, తండ్రి ఫిరోజ్ గాంధీ పార్లమెంటు సభ్యుడు అయ్యారని, నిర్భయంగా కష్టపడి పనిచేసే పార్లమెంటేరియన్‌గా పేరు తెచ్చుకున్నారని కొనియాడారు.1980 లో సోదరుడు సంజయ్‌గాంధీ విమాన ప్రమాదంలో మరణించడంతో పరిస్థితి మారిందని అప్పట్లో అంతర్గతంగా, బహిర్గతంగా అనేక సవాళ్ళు చుట్టుముట్టిన పరిస్థితుల్లో తల్లికి చేయూతను ఇవ్వడానికి రాజకీయాల్లో చేరవలసిందిగా రాజీవ్‌గాంధీ పై ఒత్తిడి పెరిగిందని తెలిపారు. మొదట్లో వీటిని ప్రతిఘటించినప్పటికీ తరువాత తల వొగ్గక తప్పలేదన్నారు. తమ్ముని మృతి కారణంగా ఉత్తరప్రదేశ్‌లోని అమేథీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో రాజీవ్‌గాంధీ గెలుపొందారన్నారు. ఆధునిక భావాలు, నిర్ణయాత్మక శక్తి కలిగిన రాజీవ్‌గాంధీ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞాని అని ప్రపంచంలో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని కొనియాడారు. తన ప్రధాన ఆశయాలలో భారత ఐక్యతను పరిరక్షిస్తూనే దేశాన్ని 21 వ శతాబ్దంలోకి తీసుకువెళ్ళడం ముఖ్యమైనదని రాజీవ్ పదేపదే చెబుతూండేవారని అన్నారు. భారత దేశంలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేశాడని రాజీవ్ గాంధీ ని కొనియాడారు. 1991, మే 21న తమిళనాడు రాష్ట్రంలోని పెరంబదుర్ ఎన్నికల ప్రచారంలో ఎల్.టి.టి.ఇ. తీవ్రవాదులు జరిపిన దాడిలో రాజీవ్ గాంధీ మరణించారన్నారు. యావత్ దేశం అభిమానించే రాజీవ్ గాంధీ చనిపోయిన నాటినుండి మే 21 తీవ్రవాద వ్యతిరేక దినోత్సవంగా ప్రకటించబడింది అని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ ఉపాధ్యక్షులు రితేష్ రావు, రాష్ట్ర నాయకులు కె.పృధ్వీ రాజ్, ఎం.సాయి కిరణ్ నిఖిల్ చింటూ, దేవేందర్, శ్యామ్ గౌడ్, సాద్విక్, హర్ష యూత్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# దేశానికి గాంధీ కుటుంబమే మాత్రమే రక్ష



**ు కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ**

**కూకట్ పల్లి, మే 21 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలో రాజీవ్ గాంధీ 34 వ వర్ధంతి సందర్భంగా కెపిహెచ్బి డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో బీ బ్లాక్ అధ్యక్షులు తూము వేణు పర్యవేక్షణలో రాజీవ్ సర్కిల్ (నెక్సస్ మాల్) వద్ద విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, కూకట్ పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి పాల్గొని ఘనంగా రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాదు ప్రతాపరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, కరుణాకర్ నాయుడు, మేకల మైకల్, ఓబీసీ సెల్ తూము సంతోష్, ఏఎంసీ మెంబర్ ఫణీంద్ర కుమార్, వి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సంధ్య, డివిజన్ మహిళా అధ్యక్షురాలు పొన్నం రంజిత, బాలాజీ నగర్ డివిజన్ ప్రెసిడెంట్ మారుతి, కంటెస్టెడ్ కార్పొరేటర్ రఘు, గండం రాజు, అరవింద్ రెడ్డి, రాజేష్ గౌడ్, అప్పారావు, డివిజన్ ప్రెసిడెంట్ సతీష్ గౌడ్, కృష్ణ రాజ్ పుత్, నరసింహ, రాజు ముదిరాజ్, గిరి నాయుడు, రామకృష్ణారెడ్డి, బచ్చు మల్లీ, ఏఎంసీ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి, బండి సుధ, విజయలక్ష్మి, సరోజ, నియోజకవర్గ నాయకులు, నాయకురాలు భారీ సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు.

# దేశ సేవకు జీవితాన్ని ధారపోసి భరతమాత ఒడిలో తుదిశ్వాస వదిలిన దివంగత ప్రధాని, భారతరత్న శ్రీ రాజీవ్ గాంధీ

- సరికొత్త చరిత్రను దేశం లిఖించేలా అడుగులు వేసిన రాజీవ్ గాంధీ ఎప్పటికీ చిరస్మరణీయుడే
- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

**కూకట్ పల్లి, మే 21 (క్రైమ్ మిర్రర్) :** దేశంలో సాంకేతిక విప్లవానికి పునాదులు వేసి ఆధునిక భారత్ కు బాటలు వేసిన దార్శనికులు మాజీ ప్రధాని, భారత రత్న రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కెపిహెచ్ బి కాలనీ లోని రాజీవ్ సర్కిల్ దగ్గర డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మాజీ కేంద్ర మంత్రివర్యులు సర్వే సత్యనారాయణ, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్య అతిధులుగా హాజరై రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ దేశ సేవకు జీవితాన్ని ధారపోసి భరతమాత ఒడిలో తుదిశ్వాస వదిలిన రాజీవ్ గాంధీ. ప్రపంచంలోనే అతి పిన్న వయస్కుడిగా ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి సమర్ధవంతంగా సుస్థిరపాలన అందించిన రాజకీయ నాయకుడిగా రాజీవ్ గాంధీ చరిత్రలో నిలిచారని, రాజకీయాలంటే ఇష్టం లేకపోయినా ప్రధానమంత్రిగా చరిత్రలో నిలిచిపోయే విధంగా శాస్త్ర సాంకేతిక రంగం వృద్ధికి ఊతమిచ్చారని అన్నారు. భారతదేశానికి నూతన దిశను చూపిన మహానాయకుడు అని, 21వ శతాబ్దం భారతానికి తగిన సాంకేతికత, ఐటీ విప్లవం, యువతలో నూతన ఆశలు నూరిపోసిన వ్యక్తి రాజీవ్ గాంధీ అని, గ్రామీణ అభివృద్ధి, విద్య, ఆరోగ్యం రంగాల్లో ఆయన దూరదృష్టితో అమలు చేసిన పథకాలు ఇవాళా కూడా దేశానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయి అన్నారు. భారత్ లో సాంకేతిక విప్లవానికి ఆరాద్యుడైన రాజీవ్ గురించి ఎంత చెప్పిన తక్కువే, ఇప్పుడు మనం ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ ను అనుసరిస్తున్నామంటే అందుకు నాడు సాంకేతిక రంగానికి రాజీవ్ గాంధీ వేసిన బీజాలే కారణం అని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవించిన రాజీవ్ గాంధీ, గ్రామ పంచాయతీ వ్యవస్థను బలపరిచారు. ఆయన చూపిన మార్గాన్ని అనుసరిస్తూ, సీఎం రేవంత్ రెడ్డి ఆయన ఆశయాలను కొనసాగిస్తున్నారు అని, కాంగ్రెస్ పార్టీ ఆయన కలలను సాకారం చేయడంలో ముందుండి నడుస్తోంది అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మాజీ కార్యదర్శి గాలి బాలాజీ, ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఏఎంసి చైర్మన్ పుష్పా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్



నాయకులు శేరి సతీష్ రెడ్డి, సాధు ప్రతాప్ రెడ్డి, కాంటెస్టెడ్ కార్పొరేటర్ గోపిశెట్టి రాఘవేందర్, సంజీవ్ రావు, మేకల మైకేల్, కొండల్ రెడ్డి, తూము సంతోష్, అరవింద్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, డైరెక్టర్లు ఫణింద్ర, సుధాకర్ రెడ్డి, మూసాపేట్ డివిజన్ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, గంధం ఏసు రాజు, సప్పిడి భాస్కర్, నర్సింహా యాదవ్, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సంధ్య, మహిళా అధ్యక్షురాళ్లు పొన్నం రజిత, మారుతీ, భారతమ్మ, జోజమ్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళా నాయకురాళ్లు జ్యోతి, బండి సుధా, మధు మోహన్, అనిల్ యాదవ్, పొడుగు అప్పారావు, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## డిజిపి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న బాలనగర్ సీఐ

**బాలానగర్, మే 21 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణలో ఉత్తమ ఎస్ హెచ్ ఓ గా ఎంపికైన బాలానగర్ సీఐ నరసింహారాజు బుధవారం డిజిపి జితేందర్ చేతుల మీదుగా ప్రశంస పత్రంతో పాటు నగదు బహుమతి అందుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పోలీసుల పనితీరుపై ప్రజల నుంచి సేకరించిన అభిప్రాయాలు భాగంగా బాలానగర్ నుంచి నరసింహ రాజు తొమ్మిదవ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా బాలానగర్ సీఐకి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## భారతదేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీ

**కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి**

**కుత్బుల్లాపూర్, మే 21 (క్రైమ్ మిర్రర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఘనంగా నివాళు లర్పించారు. అంనతరం కోలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. దేశంలో బీదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, ఎన్ఎంసి అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కోలన్ జీవన్ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్, ఎన్ఎంసి మహిళ అధ్యక్షురాలు కడియాల ఇందిరా డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మైలార్‌దేవ్‌పల్లి పీహెచ్‌సీలో సి-వై టీబీ పరీక్షలు ప్రారంభం

**గండిపేట్(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో సి%-%వై టీబీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా డిస్ట్రిక్ట్ టీబీ ఆఫీసర్ డాక్టర్ పాపారావు, డాక్టర్ చేతన్ చంద్రకళ, కోఆర్డినేటగర్ రోజారాణి, టీబీ సూపర్‌వైజర్ నరేష్‌కుమార్, రహీంలు ముఖ్య అతిథిగా హజరై ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లా డిస్ట్రిక్ట్ టీబీ ఆఫీసర్ డాక్టర్ పాపారావు మాట్లాడుతూ జిల్లాలో టీబీ వ్యాధి ఉందా లేదా అనేది ముందుగానే గుర్తించేందుకు సి%-%వై టీబీ లాటి కొత్త సాంకేతికత ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యంగా రాజేంద్రనగర్ టీబీ




## ప్రైవేట్ పాఠశాలలపై అధికారులు స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** సమాచార హక్కు రక్షణ చట్టం -2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ విద్యార్థిని , విద్యార్థుల అడ్మిషన్ ల కోసం ప్రైవేట్ పాఠశాలలు తిరుగుతున్న సందర్భంగా తల్లిదండ్రులు గమనించాల్సిన విషయం ఏమిటంటే గవర్నమెంట్ నుండి గుర్తింపు పొందిన పాఠశాల , వాటర్ , మరుగుదొడ్లు , ప్లే గ్రౌండ్ , ఫైర్ అడ్మిషన్ పొందే సమయంలో తప్పనిసరిగా ఇవన్నీ వసతులు ఉన్నాయని గమనించాలని మీ పిల్లల భవిష్యత్ ఆగం చేయొద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేస్తూ విద్యార్థిని , విద్యార్థుల తల్లిదండ్రుల ఫీజుల పేరుతో రక్తం తాగుతూ విద్య ను వ్యాపారంగా చేస్తూ ప్రతి ఒక్క ప్రైవేటు పాఠశాల స్కూల్ ఫీజు ఏ తరగతికి ఎంత ఉందో పట్టిక ఏర్పాటు చేయాలని అలా ఏర్పాటు చేయని ప్రైవేట్ పాఠశాలలపై అధికారులు ఎంఈఓ , డీఈవో స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోనీ తల్లిదండ్రులకు , విద్యార్థిని , విద్యార్థులకు న్యాయం చేయాలని పత్రిక ప్రకటనలో తెలుపుతున్నాను.




# మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి రేసులో పొడి శెట్టి వెంకన్న గౌడ్

**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి రేసులో పొడిశెట్టి వెంకన్న గౌడ్ ఉన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నామినేషన్ వేసినారు నామినేషన్ పత్రాలను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాదగిరి గౌడ్ ఆలేరు పిసిసి ఇన్చార్జి అనిల్ ధన్వంతిలకు నామినేషన్ పత్రంను అందజేసినారు. ఈ కార్యక్రమంలో ఏలూరి రాంరెడ్డి ద్యాప కృష్ణారెడ్డి బండారి వెంకటేష్ పొన్నగాని నారాయణ జోగు రమేష్ కామెడీ రవికుమార్ నరేష్ అన్నెపర్తి యాదగిరి కొడపర్తి భాస్కరు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవికి నామినేషన్ల స్వీకరణ

**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా :** గుండాల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి డిసిసి అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి,ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో పిసిసి అబ్జర్వర్ ధన్వంతరి,పులి అనిల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి మండల పార్టీ అధ్యక్ష పదవికి 22 అప్లికేషన్ ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ పదవికి 3 అప్లికేషన్ మొత్తం 25 అప్లికేషన్లను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు రామ్ రెడ్డి,ద్యాప కృష్ణారెడ్డి,బండారి వెంకటేష్, పొన్నగాని నారాయణ,జోగు రమేష్,కెమిడి రవికుమార్, కోర్న నరేష్, అన్నెపర్తి యాదగిరి,కోడపర్తి భాస్కర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# టీయూడబ్ల్యూజే నియోజకవర్గ కమిటీ ఎన్నిక





**నకిరేకల్ క్రైమ్ మిర్రర్:** టీయూడబ్ల్యూజే 143 నకిరేకల్ నియోజకవర్గ నూతన కమిటీని నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఉండగోని జయశంకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి వీరస్వామి, రాష్ట్ర కమిటీ సభ్యులు మట్టయ్య,జిల్లా కార్యదర్శి మూడ వేణు, జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబంపాటి సతీష్ ల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షునిగా కొమ్ము యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా శిరస్సు రమేష్, ఉపాధ్యక్షులుగా దేగటి శ్రీను, సోమ వెంకటరెడ్డి,ఒంటెపాక అంబేద్కర్, గౌరవ సలహాదారులుగా జిట్టా నరేష్, పొడిచేటి ప్రభాకర్ గంధమల్ల యల్లయ్య,వడ్లకొండ రామ సాయిలు, కార్యదర్శులుగా బొడిగే విజయ్ కుమార్,గుండ్లపల్లి వెంకన్న,మునిగ లింగమలు,కదిర వీరేందర్, సంయుక్త కార్యదర్శిగా రేపాల రంగనాథ్ కార్యవర్గ సభ్యులుగా సింగం వెంకన్న,వంశీ, దేశగోని సాయికుమార్,రామగిరి వెంకటేష్,వెంకటేష్, లను తదితరులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జయశంకర్ గౌడ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసమై నిరంతరం కృషి చేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ మీ మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తూ పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ నెల 31న హైదరాబాద్ జలవిహార్ లో జరగబోయే టీజేఎఫ్ రజతోత్సవ వేడుకకి ప్రతి మండలం నుంచి మీడియా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం టీజేఎఫ్ రజతోత్సవ గోడపత్రిక ను ఆవిష్కరించారు.



# పేద ప్రజల ఆరోగ్యానికి సీఎం సహాయనిధి అండ

**క్రైమ్ మిర్రర్:** పేద ప్రజల ఆరోగ్యానికి సీఎం సహాయనిది అండగా ఉంటూ వారికి ఆర్థిక భరోసా కల్పిస్తుందని చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జ్ పామెన భీమ్ భరత్ అన్నారు. బుధవారం చేవెళ్ల నియోజకవర్గంలోని చేవెళ్ల శంకర్పల్లి నవాబ్పేట్ మొయినాబాద్ షాబాద్ మండలాల చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను ఆయన నివాసంలో అందజేశారు. సీఎం సహాయనిది చెక్కులు 20 లక్షల 59,000 రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ...సీఎం సహాయ నిధి పేదలకు వరంగా మారిందన్నారు. ఆపత్కాలంలో ఆదుకుంటూ రోగుల్లో భరోసా నింపుతున్నది. రోడ్డు ప్రమాదాలు, వివిధ వ్యాధులతో బాధపడుత న్నవారికీ రాష్ట్ర సర్కార్ కొండంత ధైర్యాన్ని స్తున్నదన్నారు. వేలమంది పేద మధ్యతరగతి ప్రజలకు ఏటా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతని అందించడం జరుగు తుందని తెలిపారు. నియోజకవర్గంలో అనేకమంది లబ్ధిదారులకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిది చెక్కులు అందించినట్లు తెలిపారు. పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరీ సతీష్, మొయినాబాద్ మండల అధ్యక్షుడు మానయ్య, నవాబ్పేట్ మండల అధ్యక్షులు వెంకటయ్య, షాబాద్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నయ్య, చేవెళ్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే ఖమ్మం జిల్లాలో బక్రీద్, హనుమాన్ జయంతి పండుగను సోదర భావంతో జరుపుకోవాలి

## ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల బక్రీద్ పండుగ, హనుమాన్ జయంతి పురస్కారించుకొని ఎలాంటి శాంతిభద్రతల తలెత్తకుండా శాంతియుత వాతావరణంలో  జరుపుకోవడానికి ఖమ్మం టౌన్ ఏసీపీ ఆధ్వర్యంలో బుధవారం ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో పీస్ కమిటీ సభ్యులతో శాంతి సమావేశం నిర్వహించారు. ఖమ్మం టూ టౌన్ ,ఖానాపురం హవేలీ,త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లలో కూడా సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా టౌన్ ఏసీపీ మాట్లాడుతూ ..బక్రీద్ ,హనుమాన్ జయంతి పండుగ పర్వదినాలను శాంతియుత వాతావరణంలో పరస్పరం మతాలను గౌరవించుకుంటూ పండుగ జరుపుకోవాలని సూచించారు. ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రాల మీదుగా వచ్చే పశువుల అక్రమ రవాణా కట్టడికి కమిషనరేట్ పరిధిలో పశుసంవర్ధక శాఖ సిబ్బందితో  7 చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి పశువులను రవాణాచేసే ప్రతి వాహనానికి తగు నిర్థారిత ప్రమాణిక పత్రాలు (వాలిడ్ డాక్యుమెంట్స్) ఉంటేనే, పరిశీలించి అనుమతిస్తారని అన్నారు. ప్రధానంగా నిబంధనలు విరుద్ధంగా పశువులు అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, చట్టాన్ని ఏవరు కూడా తమ చేతుల్లోకి తీసుకొని శాంతిభద్రతలకు విఘాతం కల్పించే పరిస్థితులు తీసుకొనిరావద్దని అన్నారు. ఏదైనా సమస్య వుంటే  సామరస్య పరిష్కారానికి  పోలీస్ అధికారులు నిరంతరం అందుబాటులో వుంటారని అన్నారు. ముఖ్యంగా యువత ఆవేశంతో చేస్తున్న చిన్న తప్పులు శాంతి భద్రతల సమస్యగా తలెత్తె ప్రమాదం వుంటుంది కాబట్టి వివిధ వర్గాల మతపెద్దలు యువతకు



సమన్వయం పాటించేలా దిశానిర్దేశం చేయాలని అన్నారు.ప్రధానంగా నగరంలో  ఏ చిన్న సంఘటన జరిగిన ఎడిటింగ్ చేసి సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల ఐక్యతను, సామరస్యానికి భంగం కలిగించే విధంగా విద్వేషాలు, రెచ్చగొట్టే, అసభ్యకర పోస్టులు పెట్టడం తద్వారా శాంతి భద్రతల సమస్య సృష్టించే ప్రయత్నం చేస్తున్న వారిపై పోలీస్అదేవిధంగా సభలు, సమావేశాలు,ర్యాలీలకు ఖచ్చితంగా పోలీసుల అనుమతి తీసుకోవాలని, తద్వారా అవసరమైన భద్రతను కల్పించేందుకు దోహదపడుతుందని అన్నారు.ఈద్గా ప్రాంతాలలో ముస్లిం సోదరుల సామూహికంగా ప్రార్థన కోసం వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగ కుండా ట్రాఫిక్ ,పార్కింగ్ ,పోలీస్ బందోబస్తు ఏర్పాటుకు ప్రత్యేక చోరవ తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్బంగా వివిధ మత పెద్దలు తమ అభిప్రాయాలను వెల్లడించి పోలీసు తీసుకుంటున్న ముందస్తు జాగ్రత్త చర్యకు తమవంతు సహకాహరం అందజేస్తామని అన్నారు. సమావేశంలో ఇన్స్‌పెక్టర్ కరుణాకర్, ఎస్సై మౌలానా పాల్గొన్నారు.

# ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్...ప్రైవేట్ ఖాళీ స్థలాల్లో చెత్త పేరుకొనిపోకుండా చర్యలు తీసుకోవాలి.**

**ఖమ్మం నగరంలోని 57వ డివిజన్ పరిస్థితి, పలు ప్రాంతాలలో డ్రైనేజ వ్యవస్థను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం మే  21 (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి): ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్, 57వ డివిజన్ లో పర్యటించారు. స్థానిక కార్పోరేటర్ రఫిదా బేగం ముస్తఫా, అధికారులతో కలిసి రమణగుట్ట, వికలాంగుల కాలనీ, జగ్జీవన్ రాం కాలనీలోని పలు ప్రాంతంలో పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణ తీరును పరిశీలించారు. కలెక్టర్ కాలినడకన నడిచి ఆ ప్రాంతాలలో శానిటేషన్, త్రాగునీరు, విద్యుత్ స్తంబాలు, సైడ్ కాలువలు, డ్రైనేజి, రోడ్లు తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. ఓపెన్ ల్యాండ్ లను పరిశీలించి చెత్త పేరుకొని పోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఖాళీ ప్రాంతాలలో నిలిచిన మురుగు నీటి పరిస్థితులను చూసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తక్షణమే శుభ్రత చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థతో బురదకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. వికలాంగుల కాలనీలో శిథిలావస్థలో ఉన్న పాఠశాలను తొలగించి



కొత్త భవన నిర్మాణానికి ప్రతిపాదనలను సమర్పించాలని విద్యాశాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. స్థానిక పిల్లలకు విద్యా బోధనకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పిడుగుపాటుకు 36 మేకలు మృతి

**కోదాడ మండల పరిధి నల్లబండగూడెం శివారు మంగళతండా రోడ్డులో బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది.**

కోదాడ మే 21 ( క్రైమ్ మిర్రర్ ): మంగళతండాలో పిడుగుపాటుకు 36 మేకలు మృతి పిడుగుపాటుకు 36 మేకలు మృతిచెందాయి. ఈ ఘటన సూర్యాపేట జిల్లా కోదాడ మండల పరిధి నల్లబండగూడెం శివారు మంగళతండా రోడ్డులో బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్లబండగూడెం గ్రామానికి చెందిన బడుగు లక్ష్మయ్యకు చెందిన మేకలు మంగళతండా రోడ్డులోని రైస్ మిల్ ఎదురుగా ఉన్న పొలంలో మేత మేస్తున్నాయి. మబ్బులు కమ్మి వాన చిలుకలు పడుతుండడంతో మేకల మంద ఒక్కసారిగా సమీపంలోని చెట్టు కిందకు చేరాయి.అదే సమయంలో పిడుగు పడడంతో 36 మేకలు మృతిచెందాయి. మేకలకు దూరంగా ఉండడంతో కాపరి ప్రాణాలు దక్కాయి. సమాచారం అందుకున్న పశు వైద్యాధికారి, రెవెన్యూ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పంచనామ చేశారు. మేకలు అమ్మి కూతురి వివాహం చేయాలనుకున్న లక్ష్మయ్యకు మేకల మృతి ఆవేదన భరితమైంది. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు, స్థానికులు కోరారు.

# డీజీపీ గారి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్న పోలీసు అధికారులు



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** గత  ఏడాది  డిసెంబర్  నెలలో ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలో జరిగిన వృద్ధ దంపతుల హత్యకేసును  చేదించడంలో కీలకమైన పాత్ర పోషించిన కూసుమంచి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ టి. సంజీవ్, నేలకొండపల్లి కానిస్టేబుల్ యం.నాగరాజు ను రాష్ట్ర డీజీపీ జితేందర్ అభినందించారు. హైదరాబాదు లోని డీజీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో  రాష్ట్ర డీజీపీ గారి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులను అభినందించారు.



# యాసిడ్ తో నోరు కడగాల్సి వస్తుంది జాగ్రత్త కేటీఆర్ -ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య


**బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నల్లగొండలో మాట్లాడిన మాటలు చూస్తుంటే ప్రజలు ముక్కుమీద వేలు వేసుకునేలా ఉన్నాయూరు.**

**మరొకసారి ఎమ్మెల్యే లు,మంత్రుల గురించి మాట్లాడితే కేటీఆర్ నోరును యాసిడ్ పోసి కడుగుతామన్నారు.**

యాదగిరిగుట్ట క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా: అధికారం కోల్పోయిన తర్వాత మదంతో కేటీఆర్ పిచ్చి ఎక్కి మాట్లాడుతున్నారు. తెలంగాణలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక వైపు సంక్షేమం, ఓ వైపు అభివృద్ధి చేస్తుంటే నల్గొండకు వచ్చి అవాకులు చెవాకులు మాట్లాడుతూన్న కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకోవలన్నారు. నల్లగొండ మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ,కోమటిరెడ్డి వెంకట రెడ్డి గురించి,ఎమ్మెల్యేల గురించి నోరు జారీ మాట్లాడుతున్నారని గుర్తుచేశారు.తెలంగాణలో ప్రాజెక్టుల పై తాగు,సాగు నీటి పై సమీక్ష సమావేశలతో ప్రాజెక్టులను,కాల్వలను ముందుకు తీసుకొని పోతుంటే మంత్రుల గురించి మాట్లాడటం సిగ్గుచేటుగా ఉందన్నారు. మీ పది ఏళ్ల పాలనలో ఎక్కడ అభివృద్ధి కాలేదన్నారు. మీ పది ఏళ్ల పాలనలో మీ నాయనా, మీ బావ, చెల్లె దోపిడీకి తెలంగాణ నష్టానికి గురైందన్నారు. నల్గొండ జిల్లా మంత్రులు,ఎమ్మెల్యే ల గురించి మాట్లాడే నౌతిక విలువలు మీకు లేవన్నారు. నల్లగొండ జిల్లా అన్నం పెట్టే జిల్లాగా మారింది దాన్ని చూసి ఓర్వలేక మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మీరు చేసిన అప్పులు తీర్చుకుంటు రేవంత్ రెడ్డి అన్నిటినీ సరిదిద్దుకుంటూ పాలనా అందిస్తున్నారని అన్నారు. మీవి కమిషన్ దందా,కాళేశ్వరం దందా,లిక్కర్ దందా ,మిషన్ భగీరథ స్కామ్ ,గోర్ల,బర్ల స్కామ్, అన్ని స్కాములను గుర్తు చేసి వెయ్యి ఎలుకలు తీన్న పిల్లి తీర్థ యాత్రలు



పోయినట్టు కేటీఆర్ మాటలు ఉన్నాయన్నారు. మరొకసారి ఎమ్మెల్యేలు,మంత్రుల గురించి మాట్లాడితే కేటీఆర్ నోరును యాసిడ్ పోసి కడుగుతామన్నారు.



# నూతన వధూవరులకు పట్టాభిరామ్ ఆశీస్సులు

ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి): కల్లూరు మండలం యర్రబంజర గ్రామంలో బుధవారం నాడు గుగులోత్ శ్రీను అన్న కుమార్తె అక్షయ వివాహం హరీష్ తో వైభవంగా జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన డిపిఆర్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ నాయకుడు దేవరపల్లి పట్టాభిరామ్, నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో పిల్లలు, పాపలతో కలసి ఆనందంగా జీవించాలి అని ఆకాంక్షించారు. ఈ వేడుకకు ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ కల్లూరు మండల యువజన శాఖ అధ్యక్షుడు పెడకంటి రామకృష్ణ, నాయకులు కళ్యాణ్ కిషోర్, మోర్తల పిచ్చిరెడ్డి, బాలు, రాజా మౌర్య చంద్ర, ఇర్ఫాన్, సాయి మాధవ్, నవీన్, ప్రమోద్, రవితేజ తదితరులు పాల్గొన్నారు. వివాహ కార్యక్రమంలో గ్రామస్తులు, బంధువులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం గ్రామ యువతతో పట్టాభిరామ్ ప్రత్యేకంగా ముచ్చటించి, విద్య, ఉద్యోగ అవకాశాలపై చర్చించారు.

# ప్రచారం కోసం ఇంతగా దిగజారాలా

## అశోక వర్సిటీ ప్రొఫెసర్ అలీఖాన్‌కు చివాట్లు

### బెయిల్ మంజూరు చేసిన సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ: హరియాణాలోని అశోక యూనివర్సిటీ ప్రొఫెసర్ అలీఖాన్ మహ్మూదాబాద్‌కు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈసందర్భంగా ఆపరేషన్ సిందూర్‌కు వ్యతిరేకంగా సామాజిక మాధ్యమాల్లో ఆయన పెట్టిన పోస్టును ఉద్దేశిస్తూ న్యాయస్థానం మందలించింది. పబ్లిసిటీ పొందేందుకు ఇలాంటి చర్యలు ఎందుకంటూ ప్రశ్నించింది. తనకు బెయిల్ మంజూరుచేసి విచారణ నిలిపివేయాలని ఇటీవల అలీఖాన్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై తాజాగా జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కోటేశ్వర్‌సింగ్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. ఈసందర్భంగా అలీఖాన్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. తన క్లయింట్ ఆ పోస్టులో నేరపూరిత ఉద్దేశంతో చేసిన వ్యాఖ్యలు ఏమున్నాయ్ అని వాదించారు. ఆయన వాదనపై స్పందిస్తూ జస్టిస్ కాంత్ మాట్లాడారు. 'అసలు ఏం జరుగుతోందో మీరు తెలుసుకోండి. భావ వ్యక్తీకరణ చేసే హక్కు ఉంటుంది. కానీ, ఆ విషయం గురించి మాట్లాడే సమయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చిన నాటినుంచి అందరూ హక్కుల గురించి మాట్లాడుతున్నారు. కానీ, బాధ్యతల గురించి ప్రస్తావించడం లేదు. భావ వ్యక్తీకరణ చేసే హక్కు కచ్చితంగా ఉంటుంది. కానీ, వీటన్నింటి గురించి మాట్లాడే సమయం ఇదేనా..? కొందరు రాక్షసులు వచ్చి భారత్‌పై దాడి చేశారు. ఇప్పుడు మనమంతా ఐక్యంగా ఉండాలి. ఇలాంటి సమయంలో పబ్లిసిటీ పొందేందుకు ప్రయత్నాలు ఎందుకని మందలించారు. కాగా.. ఆపరేషన్ సిందూర్‌కు వ్యతిరేకంగా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టారన్న కారణంతో హరియాణాలోని అశోక యూనివర్సిటీ ప్రొఫెసర్ అలీఖాన్ మహ్మూదాబాద్‌ను ఇటీవల పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. రాజనీతి శాస్త్ర విభాగంలో అలీఖాన్ అసోసియేట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. ఆపరేషన్ సిందూర్ గురించి మీడియా సమావేశాల్లో వివరించిన కర్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లను ఆయన తప్పు పట్టారు. 'ప్రభుత్వం తరఫున మాట్లాడుతున్న వారు క్షేత్రస్థాయిలో జరిగిన వాస్తవాలను మాత్రమే వివరించాలి.

# నేషనల్ హెరాల్డ్ కేసులో విచారణ

## సోనియా, రాహుల్ 142 కోట్లు లబ్ది పొందారు

### ప్రత్యేక కోర్టులో ఇడి సంచలన ఆరోపణలు

న్యూఢిల్లీ: నేషనల్ హెరాల్డ్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కాంగ్రెస్ అగ్రనాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు లబ్ది పొందారని పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సంచలన ఆరోపణలు చేసింది. ఈ నేరంలో వారు రూ.142 కోట్లు లబ్ది పొందారని ఆరోపించింది. నేరపూరిత ఆర్జనతో మనీలాండరింగ్‌కు పాల్పడ్డారని, తర్వాత కూడా వారు అదే పంథాను కొనసాగించారని పేర్కొంది. బుధవారం దిల్లీ ప్రత్యేక కోర్టులో జరిగిన విచారణలో భాగంగా ఈడీ ఈ వాదనను వినిపించింది. ఈ కేసులో ఇప్పటికే ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ అందులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా పలువురి పేర్లను పేర్కొంది. దిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో ప్రాసిక్యూషన్ కంప్లయింట్ దాఖలు చేశారు. దీనిపై తాజాగా విచారణ జరిగింది. నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించి మనీ లాండరింగ్ ఆరోపణలతో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీని ఈడీ అధికారులు గతంలో పలుమార్లు విచారించిన విషయం తెలిసిందే. విదేశీ నిధులతో నేషనల్ హెరాల్డ్ పత్రికను పెంచి పోషించారన్న ఫిర్యాదుల మేరకు ఈడీ, సీబీఐ దర్యాప్తు చేశాయి. సీబీఐ విచారణ మధ్యలోనే నిలిచినప్పటికీ.. ఈడీ దర్యాప్తు మాత్రం కొనసాగుతోంది. ఈ కేసులో 2023, నవంబరులో జప్తు చేసిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు చెందిన రూ.661 కోట్ల విలువైన ఆస్తుల స్వాధీనానికి చర్యలు ప్రారంభించింది.

# నాలుగైదు రోజుల్లో కేరళను తాకనున్న నైరుతి

### కేరళలోకి ప్రవేశించేలా అనుకూల వాతావరణం

న్యూఢిల్లీ: మరో నాలుగైదు రోజుల్లో నైరుతి రుతుపవనాలు కేరళను తాకనున్నాయి. సాధారణంగా రుతు పవనాలు వచ్చే జూన్ 1వ తేదీ కన్నా చాలా ముందుగానే కేరళను చేరుకునే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండి) పేర్కొంది. మరో నాలుగైదు రోజుల్లో రుతుపవనాలు కేరళలోకి ప్రవేశించేందుకు వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని తెలిపింది. ఈ నెల 22 నాటికి కర్ణాటక తీరంలో అల్పపీడనం అభివృద్ధి చెందే అవకాశం ఉన్నందున కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలు రెడ్ అలర్ట్‌లో ఉన్నాయి. ఈ నెల 22 నాటికి అల్పపీడనంగా మారుతుందని, ఆ తరువాత మరింత తీవ్రమవుతుందని ఐఎండి పేర్కొంది. ఈ నెల 24 వరకూ ఆంధ్రప్రదేశ్, కేరళ, తెలంగాణ, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్, కొంకణ్, గోవా, మధ్య మహారాష్ట్ర, బీహార్, జార్ఖండ్, మణిపూర్, మిజోరం, త్రిపురలలో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. సాధారణంగా జూన్ 1 నాటికి రుతుపవనాలు కేరళలో ప్రవేశిస్తే? దేశమంతటా వర్షాలు ప్రారంభవుతాయి. జులై 8 నాటికి దేశమంతా విస్తరిస్తాయి.